శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానము

మూలాపేట, నెల్లూరు నగరము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
ఫోన్: 0861-2348038

బహిరంగ వేలం పాట ప్రకటన

పై దేవస్థానమునకు హక్కు అనుభవములో గల నెల్లూరు నగరములోని కొరడా వీధిలోని షాపు డోర్ నెం.19/33 (ముందర షాపు) తేది: **01.10.2023** నుండి **30.09.2026** వరకు అనగా 3 సంవత్సరములకు బాడుగకు ఇచ్చుటకు తేది. **09.09.2023** శనివారము ఉ. 11.00 గం॥లకు పై దేవస్థాన కార్యాలయములో దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలము పాట జరుపబడును. వేలముపాటలో పాల్గొనదలచిన వారు **రూ.25,000/-లు ధరావత్తు** చెల్లించి పాటలో పాల్గొనవలయును. పాట పూర్తయిన వెంటనే ధరావత్తులో కలుపుకుని 6 నెలలు హెచ్చుపాట బాడుగ చెల్లించవలెను. పై వేలంపాటకు సంబంధించిన ఇతర వివరములు షరతులు, వగైరా పై దేవస్థానము కార్యాలయములో గాని వేలంపాట సమయములో గాని తెలుసుకొనవచ్చును.

చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి — **కార్యనిర్వహణాధికారి**

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్రుడి ఆరాధనోత్సవాలు



నెల్లూరు(బృందావనం): మండపాల వీధిలోని బృందావనంలో గురురాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మఠంలో స్వామివారికి సుప్రభాతసేవ, సహస్ర శంఖ క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, రాఘవేంద్రస్వామి అష్టోత్తర పారాయణం, సహస్రనామార్చనలను జరిపారు. పురంధరదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజనలను నిర్వహించారు. సంగీత కళాకారిణి రమాదేవి శిష్య బృందంతో సంగీత కచేరిని సాయంత్రం ఏర్పాటు చేశారు. పల్లకిసేవను రాత్రి నిర్వహించారు. వ్యాసరాజ మఠం మేనేజర్ తడకపల్లి రవీంద్రబాబు, సింహపురి మధ్వ సంఘం, పురంధరదాసు భక్తమండలి నిర్వాహకులు దేవరసు ప్రవీణ్, కంబాలూరు శ్రీధరాచార్యులు, గురురాఘవేంద్ర స్వామి మఠం మేనేజింగ్ ట్రస్టీ నందగిరి వెంకటగురుచరణ్ పాల్గొన్నారు.

ఆహా క్యాంటిన్ ప్రారంభం

నెల్లూరు సిటీ: నగరంలోని ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలో పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటిన్‌ను విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటిన్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వివరించారు. ఈ క్యాంటిన్ ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. దాసరి రాజేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌కుమార్‌రెడ్డి, నేతలు హరిబాబు యాదవ్, వేలూరు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు నేత్ర పరీక్షలు

నెల్లూరు(లీగల్): న్యాయవాదులకు ఉచిత నేత్ర పరీక్షలను నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయ ఆస్పత్రి సౌజన్యంతో శుక్రవారం నిర్వహించారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్య, కమిటీ సభ్యులు సుధాకర్, ప్రభృతిపాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వాకర్స్ రోడ్డు ఫీడర్‌లో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరమేశ్వరినగర్, మనుమసిద్ధినగర్, పొర్లుకట్ట తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 1.30 వరకు సరఫరా ఉండదని చెప్పారు.

జనరల్ నోటీసు

నా క్లైంట్ అయిన దువ్వూరు దయాకర్‌రెడ్డి తండ్రి రామిరెడ్డి, పెనుబర్తి, నెల్లూరు గారి అనుమతి మేరకు యావన్మందికి తెలియజేయడమేమనగా నాక్లైంట్ ఈ క్రింది షెడ్యూల్ ఐటం నెం 1&2 ఆస్తులను షేక్ జాహిద్ హుస్సేన్ S/o అబ్దుల్ రవూఫ్, వడ్డిపాళెం నెల్లూరు వారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు షేక్ జాహిద్ హుస్సేన్ ఈ క్రింది షెడ్యూల్ ఐటం నెం.1 ఆస్తిని సయ్యద్ అహ్మద్ బాషా S/o మహబూబ్ బాషా గారి నుండి రిజిష్టర్ విక్రయ పత్రం 20.4.1996 డాక్యుమెంట్ నెంబర్ 2475/96 ద్వారా కొనుగోలు చేసినారని సదరు అహ్మద్ బాషా ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఐటం నెం.1 ఆస్తిని సయ్యద్ అహ్మద్ బాషా తండ్రి అబ్దుల్ అజీజ్ సాహెబ్ గారి నుండి రిజిష్టర్ విక్రయపత్రం తేది 8/10/1990 డాక్యుమెంట్ నెంబర్ 7237/90 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు అసలు విక్రయపత్రం డాక్యుమెంట్ నెంబర్7237/90 సదరు జాహిద్ హుస్సేన్ వద్ద పోయినదని, సదరు జాహిద్ హుస్సేన్ ఐటమ్ నెం.2 ఆస్తిని అన్నదేవుల రమేష్ తండ్రి వెంకురెడ్డి, రాజాగారి వీధి, మూలాపేట, నెల్లూరు వారి నుం డి రిజిష్టర్ విక్రయపత్రం తేది 14.02.1996 డాక్యుమెంట్ నెంబర్ 806/96 ద్వారా కొనుగోలు చేసినారని సదరు ఐటం నెంబర్-2కు సంబంధించి లింకు పత్రం లేదని మరియు ఈ షెడ్యూల్ దాఖల ఐటమ్ నెంబర్ 1&2 ఆస్తులపై ఎటువంటి వరాదినములు, ఆదుమానములు, వ్యవహారములు, క్లైంలు, లీజులు, జప్తులు, అగ్రిమెంట్లు లేవని చెప్పుచున్నారు. ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఐటం నెం. 1&2 ఆస్తులపై ఎవరికైన ఎటువంటి ఆక్షేపనలు ఉన్న ఈ పత్రిక ప్రకటన తేది నుంచి 10 దినములలోగా ఈ క్రింది అడ్రస్సుకు లిఖిత పూర్వకంగా సరైన ఆదారములతో తెలుకొనవలసింది. తదుపరి నా క్లైంట్‌ని బద్దగించవు.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రి॥డి॥ యిలాకా, నెల్లూరు స॥రి॥లో చేరిన గుండ్లపాళెం గ్రామ పంచాయతీలో చేరిన గుండ్లపాళెం మజరా వడ్డిపాళెం గ్రామంలోని పట్టా నెం 458 రు దాఖలా సర్వే నెం 138రులో నాకు హక్కు కల్గి **ఐటం నెంబర్-1:** కొలతలు ప్రకారం స్థలము 18 1/3 అంకణములు లేక 122.609 చ.మి స్థలమునకు హద్దులు : తూర్పు: ఐటం నెంబరు -2 ఆస్తి, దక్షిణం : కృష్ణాపట్నం రోడ్, పడమర : యారూరి వెంకటయ్య వగైరాల స్థలం, ఉత్తరం కాలువ. **ఐటం నెంబరు-2** : 22 అంకణముల స్థలము అందులో గల రేకుల కట్టుబడి 987చ॥అ॥ లేక 91.639 చ.మీ గల ఆస్తికి హద్దులు : తూర్పు: తాళ్ళూరు లక్ష్మయ్య స్థలం, దక్షిణం : కృష్ణాపట్నం రోడ్, పడమర : ఐటం నెంబరు -1 ఆస్తి, ఉత్తరం : కాలువ.
పై ఐటం నెం 1&2 మొత్తం కలిపి 40 1/3 అంకణములు

పెనుబాక గంగాధర్ రెడ్డి B.Com.,B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు
సెల్ : 98493 49333

హెచ్చరిక నోటీసు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని, **తిరువత్తూరు సుబ్బరాయుడు** గారి కుమారులగు **తిరువత్తూరు శివకుమార్ మరియు తిరువత్తూరు అశోక్‌కుమార్** గార్లు నెల్లూరు నగరం, లక్ష్మీపురం, డోర్ నెం.3/450 కాపురస్తురాలు **తిరుమూరు రామకృష్ణారెడ్డి** గారి భార్య **రాధాబృంద** గారికి **రిజిష్టరు విక్రయపత్రము నెంబరు 1044/1990 తే.22.02.1990** ద్వారా అమ్మినారు. ఆమె పూర్తి హక్కులతో అనుభవించుకొనుచున్నారు.

సదరు **రాధాబృంద** గారు అమ్మినట్లుగా **తాటితోటి వెంకయ్య** గారి కుమారుడు **వెంకట రమణారావు** అనువారు తన పేరుతో ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి **రిజిష్టరు విక్రయ పత్రము నెంబరు 7759/2023 తేది. 01.06.2023** సృష్టించినారు. సదరు విక్రయ పత్రములో చేవ్రాలు, ఫోటోలు, సదరు **తిరుమూరు రాధాబృంద**కు సంబంధించినవి కావు. ఇట్లుండుటలో సదరు **తాటితోటి వెంకట రమణారావు** గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు అమ్ముటకు ప్రయత్నము చేస్తున్నారు. సదరు **రిజిష్టరు విక్రయపత్రము నెం.7759/2023 తేది.01.06.2023** ద్వారా సదరు **తాటితోటి వెంకట రమణారావు** గారికి ఏలాంటి హక్కులు సంక్రమించలేదు. ఎవరైనా, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి సదరు **తాటితోటి వెంకట రమణారావు** గారితో లావాదేవీలు జరిపిన సదరు **తిరుమూరు రాధాబృంద** గారు తీసుకొనుబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఆస్తి షెడ్యూలు

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరు రి.డి. యిలాకా, నెల్లూరు స.రి.లో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, **నెల్లూరు నగరం, వేదాయపాళెంలోని సర్వే నెం.66/5రు** భూమికి సంబంధించిన లే అవుట్ ప్లాను వేదాయపాళెం పంచాయితీ వారి వల్ల పి.ఆర్. నెం.6రుగా తే.02.10.70దిన అప్రూవ్ కాబడిన ప్రస్తుతం నెల్లూరు నగరం, వేదాయపాళెం డోరు నెం.26-1-1610రుకు సమీపంలోని ప్లాను దాఖలా **ప్లాట్లులో నెం.320రు ప్లాటు, విస్తీర్ణం 33 1/3 అంకణములు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు:** లే-అవుట్ రోడ్డు, **దక్షిణం:** నెం.318రు ప్లాటు స్థలం, **పడమర:** నెం.315రు ప్లాటు స్థలం, **ఉత్తరం:** నెం.321రు ప్లాటు స్థలం.

కొండూరు శేషారెడ్డి, బి.కామ్., బి.యల్.,
అడ్వకేట్, బాలాజీ నగర్, నెల్లూరు. సెల్: 94402 77290

హెచ్చరిక నోటీసు

మా కక్షిదారులైన 1. శ్రీ వెంబేటి కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారామిరెడ్డి 2. శ్రీమతి వెంబేటి కౌసల్యమ్మ @లలితమ్మ భర్త కృష్ణారెడ్డి, గురివిందపూడి గ్రామం, మనుబోలు మండలం, ప్రస్తుతం తల్పగిరి కాలనీ బుజబుజ నెల్లూరు, నెల్లూరు రూరల్ మండలం, SPSR నెల్లూరు జిల్లా తరఫున ఇవ్వబడిన హెచ్చరిక నోటీసు. మా కక్షిదారులకు గురివిందపూడి గ్రామంలో సర్వే నెం. 11బి1లో య.1.10 సెంట్ల భూమి కలదు. శ్రీ వెంబేటి కృష్ణారెడ్డి సదరు భూమిని తే.19.10.1967 దిన తనమాల వెంకటరమణారెడ్డి వద్ద నుండి విక్రయపత్రము ద్వారా కొనుగోలు చేసికొని తన హక్కు అనుభవంలో ఉంచుకొన్నాడు. మా కక్షిదారులు వారి అవసర నిమిత్తము తల్పగిరి కాలనీలోని బుజబుజనెల్లూరులో కాపురము ఉంటున్నారు. 14-2-2007 వ సంవత్సరములో నెల్లూరు టౌన్, ఇస్కాన్ సిటీ కాపురస్తుడు ముద్దులూరి మురళీకృష్ణరాజు తండ్రి వెంకటేశ్వర్లు ఒక విక్రయపత్రం సృష్టించుకొని మా కక్షిదారుల సర్వే నెం. 11బి1 లోని య.1.10 సెంట్ల భూమిని 2009వ సంవత్సరంలో ఆక్రమించుకొన్నాడని తెలిసి, సదరు భూమి స్వాధీన నిమిత్తము, మా కక్షిదారులు గూడూరు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఓ.యస్.నెం. 6/2009 దావాను సదరు ముద్దులూరి మురళీకృష్ణ రాజు గారిపై వేసి, సదరు దావాలో వాస్తవ విషయ పరిశీలన నిమిత్తము అడ్వకేట్ / కమీషనర్ మరియు మనుబోలు మండలం సర్వేయరు గార్లను నియమించుకొని, కోర్టు వారి ఆదేశాల మేరకు ఇరు పార్టీల సమక్షంలో తే.3.01.2015 దిన భూమిని తనిఖీ చేసి గురివిందపూడి గ్రామంలోని సర్వే నెం.11బి1 య 1.10 సెంట్ల భూమిని తనిఖీ చేసి పై భూమిని గుర్తించి కమీషనరు గారు కోర్టు వారికి తన రిపోర్టుతో పాటు మండల సర్వేయరు గారు ఇచ్చిన స్కెచ్ తో కలిపి ఆక్రమణ గురించి వివరించి రిపోర్టుతో సహా కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు ప్రతివాది ముద్దులూరి మురళీకృష్ణ రాజు గురివిందపూడిలోని సర్వే నెం. 11బి1బిలో విక్రయపత్రం ద్వారా కొనుగోలు చేసినట్లు కోర్టు వారికి తెల్పుకొన్నాడు. కాని సర్వే నెం. 11బి1 సబ్ డివిజన్ కాలేదు అని రెవెన్యూ వారు తెలపడమైనది. పై దావా కోర్టులో విచారణలో ఉండగా సదరు భూమిని దువ్వూరు రవీంద్రారెడ్డి అనే అతనికి అమ్మగా, పై దావా విచారణలో ఉండగా సదరు విక్రయము చెల్లదని I.A.No.453/2019 లో వారిద్దరిని కలుపుకొన్నా పిటీషను దాఖలు చేయడమైనది. గౌరవ కోర్టు వారు పై దావా విచారణలో ఉండగా సదరు విక్రయము చెల్లదని సదరు దువ్వూరు రవీంద్రారెడ్డిని పార్టీగా చేర్చనవసరం లేదని తే. 21.10.2022 దిన కోర్టు వారు తీర్పు చెప్పియున్నారు. గౌరవ కోర్టు వారు సదరు దావా నెం. 6/2009 కొట్టివేయగా, మా కక్షిదారులు A.S.No.36/2023 ని గౌరవ 7వ అదనపు జిల్లా జడ్జి, గూడూరు కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. పై కేసు అప్పీలు పరిధిలో ఉన్నందున పై భూమిని ఎవ్వరైనా విక్రయము ద్వారా గాని, తనఖా ద్వారా గాని మరి ఏ విధముగా అయిన పొందిన యెడల హక్కులు రావని యావన్మందికి తెలియజేయడమైనది. పై హెచ్చరికను కాదని ఎవరైనా విక్రయము ద్వారా గాని, తనఖా ద్వారా గాని, మరి ఏ విధమైన పత్రము ద్వారా తీసుకొన్నచో, మా కక్షిదారులు జరుపబోవు అన్ని చర్యలకు బాధ్యులు అగుదురని యావన్మందికి తెలియజేయడమైనది.

వెంబేటి కౌశల్యమ్మ

P.BHASKAR RAO, B.Sc., B.L.,
Advocate, Gudur